# అందరూ మోసగాళ్ళే!

సంపత్

"నా పేరు శాంతి" అందామె.

ఆమె వంక పరిశీలనగా చూశాడు శంభూనాథ్. సుమారు పాతికేళ్ళ వయసుంటుందామెకు. సన్నటి కాంతివంతమయిన శరీరం. గుండ్రటి ముఖం. పెద్ద పెద్ద కళ్లు. కొనతేలిన నాశిక. స్కర్ట్ ధరించటంవల్ల ఒంపులు కనిపిస్తూ సెక్సీగా ఉంది.

శంభూనాథ్ అంతకుముందు ఎంతోమంది ఆడవాళ్లను చూశాడు. శాంతికంటే అందమయిన, సెక్సీ అయిన వాళ్ళనికూడా చూశాడు. కాని శాంతిలో ఏదో వెరైటీ ఉంది.

"కమాన్" అన్నాడు సీటుమీదకు వాలి అవతలి డోర్ తెరుస్తూ.

"థాంక్స్!" అంది శాంతి కారులో కూర్చుంటూ.

అప్పటికి రాత్రి పది గంటలు కావస్తూంది. వాతావరణం చల్లగా ఉండి వర్షం వొస్తుందేమో నన్నట్లు ఉంది

“నా పేరు శంభూనాథ్...!” అన్నాడు శంభూనాథ్.

“తెలుసు. శాంతిలాల్ చెప్పాడు” అంది శాంతి.

“ఇంకేం చెప్పాడు?”

“నాకు ఫోన్ చేసి ఫలానా చోట ఉండమని, మిమ్మల్ని వర్ణించి, మీ వెంట వెళ్ళమని చెప్పాడు.”

“శాంతిలాల్ కి యెలా పరిచయమయ్యావ్?” అడిగాడతను.

“సారీ! అది మీ కనవసరం అనుకుంటా” అంది శాంతి రోడ్డువైపు చూస్తూ.

శంభూనాథ్ ఒక చేత్తో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూనే రెండో చేత్తో ఆమె నడుంచుట్టు చేతులు వేసి అదుముకున్నాడు తన వేపు.

ఇరవై నిముషాల తరువాత ఒక కాంపౌండులోకి ప్రవేశించింది కారు.

లోపల బొమ్మరిల్లులా చిన్నగా, చక్కగా ఉందో రెండంతస్తుల భవనం. కాంపౌండ్ లో మరోవేపు కారు షెడ్ ఉంది.

శాంతిని యింటిముందు దింపి, షెడ్ లో కారుని ఉంచి వచ్చాడు శంభూనాథ్.

ఇద్దరూ లోపలికిపోయారు. ఆధునిక సదుపాయాలతో విలాసవంతంగా ఉంది యిల్లు. మరో మనిషెవ్వరూ కన్పించలేదామెకు.

కోటును స్టాండ్ కి తగిలించి, టైను వదులు చేస్తూ అద్దంలోంచే చూశాడు శంభూనాథ్. శాంతి ఆ గదిని పరీక్షగా చూస్తోంది.

అప్పుడే పొలికేక పెట్టింది ప్రక్కనేవున్న ఫోను. విసుగ్గా ఫోనందుకున్నాడు శంభూనాథ్.

"శంభూ స్పీకింగ్" అన్నాడు.

"నేను వాల్మీకిని మాట్లాడుతున్నాను. వెంటనే స్వాగత్ బార్‌లో నన్ను కలుసుకో," అని వినిపించింది అటునుంచి.

"ఇప్పుడా?..." విసుగ్గా అన్నాడు శంభూనాథ్.

"ఇమీడియట్‌గా. ఓ గంటలో వెళుదువుగాని" ఫోన్ పెట్టేసిన చప్పుడయింది.

"ఓ. కె. హనీ! ఓ గంటన్నరలో వస్తాను. నిద్ర పట్టకపోతే..." అంటూ టేప్ రికార్డర్, రికార్డ్సు పేయరు, మాగజైన్స్‌వంక చేయి చూపించాడు.

అరగంట తరువాత క్రిందనుంచి కారు వెళ్ళిపోయిన శబ్దం అయింది.

కాంతి లేచి నైట్ గౌన్ వేసుకుని, ఆ గదిలోని వస్తువులను పరిశోధించ నారంభించింది.

## 2

"నీ కోసం మధ్యాహ్నంనుండి ప్రయత్నిస్తున్నాను" అన్నాడు వాల్మీకి.

అతనికి యాభై ఏళ్ళుంటాయి. జుట్టంతా నెరిసి పోయింది.

"ఎందుకు?" అని ప్రశ్నించాడు శంభూనాథ్ బ్రాందీ సిప్ చేస్తూ.

ఇద్దరూ బార్‌లో ఒక మూలగా కూర్చొని ఉండటం వల్ల వారి మాటలు యితరులు వినే అవకాశంలేదు.

"ఈ రోజు ఉదయం ఇంటలిజెన్స్ డైరెక్టర్ తంగరాజు నన్ను కలుసుకున్నాడు. ఓ పని అప్పచెప్పాడు. ప్రతిఫలం అయిదువేలు."

"ఏమిటా పని?"

"ఇది తంగరాజ్ పర్సనల్ ఎఫైర్‌లా ఉంది. ఏ విష యమూ చెప్పలేదు. మొన్న రాత్రి ఓ యువతి తంగరాజుకి ఫోన్ చేసి తనదగ్గ ఒక ముఖ్యమయిన సమాచారం అమ్మ కానికి ఉందని, అది తంగరాజుకి ఉపయోగపడేదని చెప్పి అవసరం అనుకుంటే హోటల్ మనోరమలో 106 నెంబరు గదిలో తనను కలుసుకోమని చెప్పిందిట. తంగ రాజు తరఫున నువ్వామెను కలుసుకోవాలి."

"అంటే?"

"ఆమె యే సమాచారం అమ్మదలుచుకుందో, తంగ రాజుకి నిజంగా ఉపయోగపడుతుందో, లేదో నువ్వు తెలుసుకోవాలి. ఏ విషయమూ తంగరాజే నిర్ణయం తీసు కుంటాడు."

"ఇది చాలా సింపల్!" అన్నాడు.

"నిజమే అఫీషియలుగా అప్రోచ్ అయ్యే అవకాశం లేదు. అందుకే నన్ను కలిశాడు తంగరాజు."

"ఈపని నువ్వే చేయవచ్చుగా?"

"లుక్ హియర్ శంభూ! ఇంతవరకు యిద్దరం కలిసి చట బద్దంగానూ, చట్ట వ్యతిరేకంగానూ ఎన్నో పనులు చేశాము. అప్పుడప్పుడు అధికారులకి కూడా తోడ్ప డాము. మన పలుకుబడికి నిదర్శనం తంగరాజే. తన సిబ్బంది జేయలేని పనులను కొన్నింటిని మనచేత ఆయన చేయించాడు. నాకా వయసయిపోయింది. ఇకనుంచి నువ్వే అన్ని పనులు చూసుకోవాల్సి ఉంటుంది. ఏమంటావ్?"

తలాడించాడు శంభునాథ్. "ఆల్ రైట్. ఆమెని ఎప్పుడు, ఎలా కలవాలి?"

"ఆమె పేరు షీలా" అంటూ వివరాలు చెప్పాడు వాల్మీకి.

తరువాత తనగదికి తిరిగి వచ్చేశాడు శంభునాథ్. అయితే శాంతి అతనికి కన్పించలేదు.

నిద్రముంచుకు రాగా బెడ్ మీద వాలిపోయాడు.

# 3

బజ్జర్ మోగగానే "కమిన్" అన్నాడు తంగరాజు విసుగ్గా.

తలుపు తెరుచుకొని 'కోకిల' లోనికి ప్రవేశించింది. ఆమెని చూడగానే తంగరాజులోని విసుగు ఎగిరి పోయింది. చిరునవ్వుతో "కూర్చో" అన్నాడు.

కోకిలకు ముప్ఫైయేళ్ళ వయసుంటుంది. చిన్న వయసు లోనే ఇంటలిజన్స్ శాఖలో మంచి పేరు సంపాయించింది. ముఖ్యంగా విదేశీ వ్యవహారాలలో. తిన్నయింటి వాసాలు లెక్కబెడుతున్న ఇద్దరు, ముగ్గురు భారతీయ అధికారులను చాకచక్యంతో బంధించి తంగరాజు అభిమానానికి పాత్రురాలయ్యింది. ఇతరులు చూడకూడని ఫైల్స్ కూడా ఆమె చూస్తుండటమే గాక, తంగరాజుకి సలహాలు కూడా యిస్తుండేది.

కోకిల రబ్బరు బొమ్మలా వుంటుంది. నిరంతర వ్యాయామంవల్ల ఒళ్ళు గట్టిపడి స్త్రీత్వం కొంచెం తగ్గినట్లన్పించినా, చూపరులకామె అవయవ బింకం మతి పోగొడుతుంది.

"ఏమిటి ఈ వేళప్పుడు వచ్చావ్?" అన్నాడు తంగరాజు.

"ఉదయం మీరు వాల్మీకిని కలుసుకున్నారు కదూ?" సూటిగా అడిగింది కోకిల.

తంగరాజు ముఖం పాలిపోయింది. తమాయించుకుని “నీ కిలా తెలుసు?” అన్నాడు.

“నేను చూడటం తటస్థించింది. వాల్మీకి మనకు అప్పుడప్పుడు సహాయపడతాడని నాకు తెలుసు. అయినా అతను ప్రమాదకారి. ఎందుకు కలుసుకోవలసి వచ్చింది?”

ఆమె కంఠంలోని అధికారం తంగరాజుకి బాధ కలుగచేయటంలేదు. తన కూతురిగా భావిస్తుంటాడతను.

“చెబుతాను. నిన్న సాయంత్రం ఒక యువతి నాకు ఫోన్ చేసింది. తన దగ్గర ఏదో ముఖ్యమయిన విషయం వుందని కొనదలుచుకుంటే కలుసుకోమని చెప్పింది.

ఆ విషయం ఏమిటో చెప్పలేదు సూచనప్రాయంగానైనా. బహుశా మన శత్రుదేశ రహస్యాలయివుంటాయనుకుంటున్నా. ఏ విషయం తెలీకుండా అఫీషియల్ గా అప్రోచ్ కాకూడదు గనుక వాల్మీకిని కలుసుకున్నాను. తన మనిషిని పంపి, ఆ విషయమేమిటో తెలుసుకుంటానన్నాడు.”

“ఎవరిని పంపాడు?”

“తెలియదు. వాల్మీకి ఆ వివరాలు చెప్పడు” అన్నాడు తంగరాజు ఏదో ఆలోచిస్తూ.

# 4

ఉదయం స్నానానికి వెళ్ళబోతూ వాల్మీకిని ఫోన్ లో కాంటాక్టు చేయటానికి ప్రయత్నించాడు శంభూనాథ్. ఎవరూ అవతల ఫోన్ ఎత్తకపోవటంవల్ల స్నానానికి వెళ్ళిపోయాడు. ఎందుకంటే వాల్మీకి ఒంటరి పక్షి. అతను తప్ప యింట్లో ఎవరూ వుండరు.

అరగంట తరువాత మరలా ఫోన్ చేశాడు. ఈ సారి కూడా సమాధానం నిల్. ఇంత వుదయాన్నే సామా

స్వయంగా వాల్మీకి ఎక్కడికీ వెళ్ళడు. పెనిమి గొరుక్కుని వాల్మీకి యింటికి బయలుదేరాడు శంభూనాథ్. దాదాపు తొమ్మిది గంటలకు చేరుకున్నాడు.

తాళం వేసిలేదు యింటికి. కాలింగ్ బెల్ మోగించాడు. రెండు, మూడు నిమిషాలు గడిచినా ఎవర్గూ తలుపు తీయలేదు.

ఏదో అనుమానం వచ్చింది శంభూనాథ్ కి. తలుపు తెరుచుకొని లోనికి పోయాడు.

బెడ్ రూంలో కన్పించిన దృశ్యాన్ని చూసి అదిరి పడ్డాడు.

వాల్మీకి ఒక కుర్చీలో కట్టివేయబడివున్నాడు. అతడి శరీరం అంతా రక్తంతో తడిసిపోయింది. అతడి ముఖంలో భయంకరమయిన చిత్రహింసలు అనుభవించిన దృశ్యం గోచరిస్తోంది.

ఇల్లంతా ఎవరో చిందరవందర చేశారు. ఎవరు చేశారు? ఎందుకు చేశారు? తంగరాజు కేసుకి, యీ హత్యకి సంబంధం వుందా? లేక పాతశత్రువులెవరైనా చేశారా?

జాలాయిగా తిరుగుతున్న తనని చేరదీశాడు వాల్మీకి. పెంచి, పెద్దచేశాడు. ఏమయినాసరే వాల్మీకిని చంపిన హంతకులను ఊరికే వదలకూడదు.-

ఇల్లంతటిని పరీక్షించి, బయటవున్న కారెక్కి వెళ్ళిపోయాడు శంభూనాథ్.

వేగంగా దూసుకుపోతోంది ఫియట్ కారు. అలా వేగంగా డ్రైవ్ చేయడం శంభూనాథ్ కి యిష్టం. పనున్నా లేకపోయినా అలా వేగంగా ప్రయాణిస్తుంటాడు ఎప్పుడూ. అయితే డ్రైవింగ్ లో ఎక్స్పర్ట్ కావటం వల్ల ఇంతవరకు ఆక్సిడెంట్సేమీ జరగలేదు.

అతని మనస్సు వాల్మీకి హత్యగురించే ఆలోచిస్తోంది. ఆతని హత్య తంగరాజును కలుసుకున్న తరువాతే జరిగింది. అంటే తంగరాజు తెలుసుకోమన్న విషయానికి వాల్మీకి హత్యకు సంబంధం వుందా? ఆ యువతి ఎవరు? ఏ దేశస్థురాలు? ఈ హత్యకి ఆమెకి సంబంధం వుందా?

తన ప్రోగ్రామ్ ప్రకారం ఈ రోజు రాత్రి పది గంటలకు 'మనోరమ'లో కలుసుకోవాలామెను. ఈ లోపు చూడటానికి వీలులేదు. అలా అని ఆమె హెచ్చరించిందట కూడా.

సిగరెట్ తాగాలన్పించింది శంభూనాథ్‌కి. కారు స్లో చేసి సిగరెట్ పెదవుల మధ్య వుంచుకుని, లైటర్‌తో వెల్గించుకున్నాడు. రింగురింగులుగా పొగలు వదులుతూ ముందుకు చూశాడు.

అప్పుడు పడింది అతని దృష్టి రియర్ వ్యూ మిర్రర్‌లో. నల్లరంగు ఫోర్డు కారొకటి కొంచెం దూరంలో వస్తోంది. లోపల నలుగురయిదుగురు మనుషులున్నట్లున్నారు. రూపు రేఖలు సరిగా కన్పించటం లేదు. ఎవరు వీళ్లు? తనని అనుసరిస్తున్నారా?

మరికొద్ది సేపటికే ఆ కారు తనని అనుసరిస్తున్న సంగతి రూఢి అయింది శంభూనాథ్‌కి.

ఒక హోటల్ ముందాగి, సుష్టుగా భోజనంచేసి వచ్చాడు. ఫోర్డు కారు యింకా దూరంగానే వుంది ఆగి.

ఇంకా వదలలేదన్న మాట తనని. వాళ్ళతో తగాదా పెట్టుకోవటం కంటే వాళ్ళ ఉద్దేశం ఏమిటో కనుక్కుంటే సరిపోతుంది. అందుకే ఏమీ ఎరగనట్లు కారెక్కి తనయింటికి చేరుకున్నాడు శంభూనాథ్.

షెడ్‌లో కారునుంచేటప్పుడు గమనించాడు అతను. కారులోని మనుషులు యిద్దరు దిగి, బంగళా వెనక్కి చేరుకుంటున్నారు. దిగ్బంధనం చేయబోతున్నారన్న మాట!

నవ్వుకుంటూ తన గదిలోకి నడిచాడు. బాత్‌రూంలోకి పోయి బాత్‌టబ్‌లో తడిమి ఏదో నొక్కాడు. వెంటనే గోడమీద చిన్న పలక పక్కకి తప్పుకుని అర ఒకటి దర్శనం యిచ్చింది. జేబులోంచి ఏదో తీసి అందులో వుంచాడు శంభూనాథ్.

అర మూసేసి బయటికి వచ్చాడు. బంగళా తలుపులు అన్నీ బంధించి, బోల్టులు బిగించాడు. వెలుపలి నుంచి లోనికి రాకుండా సర్వసన్నాహం చేసుకుని బెడ్ మీద వాలాడు.

క్షణాల్లో నిద్ర పట్టిందతనికి.

## 5

సాయంత్రం అయిదు గంటలు. స్నానం అవీ ముగించుకుని ట్రిమ్‌గా తయారయ్యాడు. రివాల్వర్ తీసుకొని లోపల భద్రపరచి కిటికీ సందులోంచి చూశాడు. ఫోర్డు కారు కాని, మనుషులుగాని కన్పించలేదు. వెనుకవున్న మనుషులు కూడా అదృశ్యమయ్యారు.

కారులో బయలుదేరాడు. కొన్ని గజాలయినా వెళ్ళక ముందే ప్రత్యక్షమయింది యింకో కారు. "వదల్లేదన్న మాట!" అనుకుని క్లబ్ కేసి పోనిచ్చాడు కారుని.

ఎనిమిది గంటల వరకు పేకాడాడు. తరువాత బయటకు వచ్చి ఏదో రెస్టారెంట్‌కి పోయి భోజనం చేశాడు.

అప్పటికి రాత్రి తొమ్మిదిగంటలయింది. ఇంకా గంట టైముంది ఆ యువతిని కలుసుకోవటానికి.

వెనకబడిన కారుని తప్పించుకోవటానికి అనేక విధాలుగా ప్రయత్నించాడు శంభూనాథ్. కాని ఆ కారు వదల్లేదు.

అప్పుడే ఒక సంగతి అతనికి తట్టింది. తనా యువతిని కల్సుకుంటే వీళ్ళు ఏదయినా ఆపద తలపెట్టవచ్చు... తాము అనుసరిస్తున్న సంగతి తనకి తెలిసినా కూడా యింత ధైర్యంగా వస్తున్నారంటే అర్థమేమిటి మరి? ఏదో ఒకటి చేయాలి.

ఏదో నిశ్చయించుకుని తొమ్మిదిన్నరకల్లా మనోరమ హోటల్ చేరుకున్నాడు.

'మనోరమ'కి అటూ యిటూ కూడా దాదాపు అను కున్నంతదగ్గరలో ఏడెనిమిదిఅంతస్తులుగల భవనాలున్నాయి వాటిల్లో ప్రతి అంతస్తులోనూ యేవో ఆఫీసులుండటమే గాక రాత్రింబగళ్ళు పనిచేసే ఆఫీసులు కూడా కొన్ని ఉన్నాయి.

కారుని తిన్నగా మనోరమకి యెడమప్రక్క ఉన్న మరో బిల్డింగ్ కాంపౌండ్ లోనికి పోనిచ్చాడు శంభూ నాథ్.

వెనకాలే వస్తున్న కారు కొంతదూరంలో ఆగింది. ఆ కారులోనుంచి ఒకడు దిగి మనోరమ హోటల్ లోనికి వెళ్ళాడు.

"వీళ్ళ అనుచరులు అంతటా ఉన్నారన్నమాట" అను కుంటూ గబగబ పైకి నడిచాడు శంభూనాథ్, లిఫ్ట్ ఉపయోగించకుండా.

ఆరవ అంతస్తులోకి పోయి చివరకు నడిచి 'మనోరమ'

హోటల్ వంక చూశాడు. అయిదంతస్తుల మనోరమ టాప్ కనబడుతోంది. క్రిందకి వెళ్ళటానికి ఒక చివర మెట్లున్నాయి.

రోడ్డుమీదకు చూశాడు మరలా. తనని అనుసరించిన కారు కన్పించటం లేదు. అంటే వాళ్ళకు తను కన బడడు.

అటూ యిటూ చూశాడు శంభూనాథ్. ఎవరూ తనని గమనించటం లేదని నిర్ధారించుకుని పిట్టగోడమీదకు ఎక్కాడు.

ఊపిరి బిగించి ఒక్కసారిగా హోటల్ మనోరమ టాప్ మీదకు జంప్ చేశాడు. అంగుళం తేడా వచ్చినా క్రిందపడి ఎముకలు నుజ్జునుజ్జు కావడం ఖాయం.

టప్ మంటూ మనోరమ టాప్ యొక్క పిట్టగోడ తగి లింది చేతులకి. బలంగా పట్టుకుని ఆ చీకటిలో వేలాడ సాగాడు అతను. అతని గుండెలు ఉధృతంగా కొట్టు కుంటున్నాయి. నిమిషం ఆగి పైకి పాకాడు.

ఆయాసం తీర్చుకుని మెట్లద్వారా క్రిందకి వెళ్ళాడు. వరండాకి అటూ యిటూ కాబిన్స్ మాదిరి ఉన్నాయి రూమ్స్. ఎదురయిన వెయిటర్ని అడిగి రూం నెంబర్ 106 తెలుసుకున్నాడు.

మూడో అంతస్తులోని 106 నెంబర్ రూమ్‌లోకి తలుపు తెరుచుకుని వెళ్ళాడు.

## 6

గదంతా పూర్తి చీకటిగా వుంది. దానికి తోడు నిశ్శ బ్దంగా కూడా ఉంది. లోపల యెవరూ ఉన్నట్లు తోచ లేదు శంభూనాథ్ కి.

కళ్ళు చీకటికి అలవాటుపడిన తరువాత ముందుకు అడుగువేసి ఆగిపోయాడు. కారణం — ఒక మూల బల్ల మీదున్న లైటు వెలిగింది టక్కుమంటూ.

చిన్నగా ఉలిక్కిపడి చూశాడు శంభూనాథ్.

బల్ల కివతల కుర్చీలో కూర్చొనుందో ఆకారం. ఆ ఆకారం వెనుక లైటు ఉండటంవల్ల, కాంతివంతమయిన 'హాలో'గా ఉంది ఆకారం.

"ఎవరు?" అంటూ ప్రశ్నించిందో ఆడగొంతు.

"నా పేరు శంభూనాథ్. తంగరాజు పంపించాడు" చెప్పాడు అతను చేతిని పైకి పోనిస్తూ.

"నిన్నెందుకు పంపాడు?" ఆమె గొంతులో ఆశ్చర్యం ధ్వనించింది.

డోర్ ప్రక్కన ఉన్న స్విచ్ను టక్కున నొక్కాడు శంభూనాథ్. లైటు వెలగలేదు కాని, శబ్దం మాత్రం అయింది.

చిన్నగా నవ్వినట్లయిందామె "వృథా ప్రయాసపడకు. నా రూపురేఖలు నీ కనవసరం. ముందిది చెప్పు. తంగ రాజు నిన్నెందుకు పంపించాడు?"

"నేను కూర్చోవచ్చా...?" అన్నాడు శంభూ నాథ్.

"సారీ! కొంచెం ముందుకి రా. కుర్చీ వంటి సోఫా ఉంది" అందామె.

శంభూనాథ్ ముందుకి నడిచి, కాలికి తగిలిన సోఫాలో కూర్చున్నాడు.

ఆమె వెనుక ఉన్న లైటుకి చుట్టూ షేడింగ్ ఉండి ఉండాలి, గదిలో ఎక్కువగా కాంతి పడటంలేదు.

"మీరేదో ముఖ్య విషయం చెబుతానని చెప్పారట, అది దేనికి సంబంధించిందో, అంత ముఖ్యమయినది కాదో, అవునో తెలుసుకురమ్మని నన్ను పంపాడు. మీరు నిరభ్యంతరంగా నాతో చెప్పవచ్చు. దానినిబట్టి తంగరాజు దానిని కొనదలుచుకున్నదీ, లేనిదీ నిర్ణయించుకో గలడు."

అయిదు క్షణాలు నిశ్శబ్దం రాజ్యం చేసిందా గదిలో.

"ఆల్ రైట్! జియాలాల్ భాత్రి అన్న పేరు ఎప్పుడయినా విన్నావా?"

"జియాలాల్ భాత్రీ? ఎక్కడో విన్నట్లుంది!" సాలోచనగా అన్నాడు శంభూనాథ్ జ్ఞప్తికి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తూ.

"హాంకాంగ్ లో ఇండియా ఏజంటుగా పని చేసేవాడు. సుమారు మూడు, నాలుగు సంవత్సరాల క్రితం హఠాత్తుగా మాయమయ్యాడు." అందామె గుర్తు చేస్తున్నట్లు.

"యస్. యస్. యూ ఆర్ రైట్. గుర్తుకు వచ్చింది" అన్నాడు నాథ్.

"అతను మాయమవటానికి ముందు దొంగచాటుగా చైనాలో ప్రవేశించి, కొన్ని ముఖ్యమయిన డాక్యుమెంట్లను, మైక్రోఫిల్మ్ తీసి పారిపోయేడు. అతని ఉనికి ఆ తరువాత యెవరికీ తెలీలేదు. ఇండియా, చైనా దేశాల ఏజంట్లు అతనికోసం తీవ్రంగా గాలింపులు జరిపారు. కాని దొరకలేదు" అంది షీలా.

"అవును" అన్నాడు శంభూనాథ్. "ఈ వివరాలు దేనికి?" అన్నాడు మరలా.

"అత నుంటున్న చోటు నాకు తెలుసు..." అందామె.

ఊపిరి బిగించి విన్నాడా మాటలను శంభూనాథ్. జియాలాల్ భాత్రి ఉంటున్న చోటు ఈవిడకెలా తెలుసు? ఈమెకీ, అతనికీ సంబంధ మేమిటి?

"మీకీ వివరాలు ఎలా తెలుసు? అసలు మీరెవరు? భాత్రీకి మీకు సంబంధమేమిటి? వివరంగా చెబితేగాని నమ్మటం కష్టం" అన్నాడు శంభూనాథ్.

దీర్ఘంగా నిశ్వసించిందామె.

"నేనొక క్లబ్ డాన్సర్ని. ఫ్రాన్సిస్ నేను డాన్స్ చేసే క్లబ్‌కి తరచు వస్తుంటాడు. మా యిద్దరికీ పరిచయం అయి, ప్రణయంలోకి దారితీసింది. ఫ్రాన్సిస్‌కి జియాలాల్ ఉంటున్న చోటు తెలుసు. అతని ప్రోద్బలంమీద ఈ దేశం వచ్చాను" అంది షీలా.

"ఈ దేశం అంటున్నావ్? మీదీ దేశం కాదా? జియాలాల్ యిక్కడ లేడా?" ఆశ్చర్యాన్ని అణుచు కుంటూ ప్రశ్నించాడు నాథ్.

"ఉహుఁ! మాది అఫ్ఘనిస్తాన్. కాబూల్‌లో ఉంటున్నాడు ఫ్రాన్సిస్. ఈ వివరాలు చాలనుకుంటాను. నే నివ్వబోయే సమాచారం భాత్రీ ఉనికి గురించే. ఈ విషయం తంగరాజుతో చెప్పి ఏమంటాడో నాకు ఫోన్ చేయమను" అంది షీలా.

"బహుశా ఈ సారి నేనేమిమ్మల్ని కలుసుకోవచ్చు" అన్నాడు శంభూనాథ్.

"ఎవరయినా నాకభ్యంతరంలేదు. తంగరాజు మనిషయితే చాలు. ఆ విషయం చెప్పినందుకుగాను నాకు పది

లక్షల రూపాయలు యిక్కడలపి ఉంటుంది. ఇండియన్ కరెన్సీ."

"మిమ్మల్నెక్కడ కలవాలి?"

"నీ ముందున్న టీపాయ్‌మీద నా ఫోన్ నెంబరుంది. రేపు రాత్రి సరిగ్గా పది గంటలకి ఫోన్ చేసి ఏ విషయమూ తెలియచేయాలి. షీలా కావాలనే అడుగు. ఈలోపు నన్నెక్కడ పట్టుకోవడానికి ప్రయత్నించకండి. ఇక నీవు వెళ్ళవచ్చు" అందామె.

మరుక్షణం లైటు ఆరిపోయింది.

టీపాయ్‌మీదున్న కార్డు తీసుకుని, అలవాటుగా డోర్ ప్రక్క స్విచ్ నొక్కాడు శంభూనాథ్.

ఈసారి మాత్రం లైటు వెలిగింది.

చటుక్కున వెనుదిరిగి చూశాడు. అంతకుముందు ఆకారం కనబడినచోట రబ్బరుబొమ్మ ఒకటి కూర్చోపెట్టబడి వుంది.

నిర్ఘాంతపోయాడు అతను. తనతో ఇంతవరకు మైక్రోఫోన్ ద్వారా మాట్లాడారనుకున్నాడు, వెనుక స్పీకర్ చూసి. ఆ గదిలో యింకెవ్వరూ కన్పించలేదు.

తిరిగి రూఫ్‌మీదనుంచి ప్రక్క బిల్డింగ్ మీదకు దూకదల్చుకోలేదు. తాపీగా నడుస్తూ క్రిందకి తిరిగి వచ్చాడు. అతని ప్రత్యర్థులు అతన్ని చూసి నోరెళ్ళబెడతారని తెలుసు.

తాపీగా నడుచుకొంటూ తన కారు దగ్గిరికి నడిచాడు___

అదే సమయంలో లోపల వంగి కూర్చున్న మనిషి డోర్ తెరవటమూ, వెనుకగా వచ్చిన మనిషి శంభూ

నాథ్‌ని లోనికి తోసి డ్రైవింగ్ సీట్లో కూర్చోవటమూ, కారు ఒక్క జర్క్‌తో బయలుదేరటమూ, రెప్పపాటులో జరిగిపోయాయి.

లోపల ఉన్న మనుషులమధ్య తాను బందీ అయినట్లు గ్రహించాడు శంభూనాథ్.

# 7

"మార్టిన్" అన్నాడు ఆశ్చర్యంగా వెనుకసీట్లో ఉన్న మనిషిని చూసి.

"గుడ్! గుర్తించావన్నమాట" కుటిలంగా నవ్వుతూ అన్నాడతను.

శంభూనాథ్ మెదడులో అనేక ఆలోచనలు గిర్రున తిరిగాయి. మార్టిన్, నరేష్‌లాల్ అనుచరులలో ఒకడని తనకి తెలుసు. మిగిలినవాళ్ళు కొత్తగా చేరినట్లున్నారు. గుర్తుపట్టలేకపోయాడు అందుకే.

ఈ కేసులో లాల్‌కి సంబంధమేమిటి? అతను కూడా ఆ యువతికోసం ప్రయత్నిస్తున్నాడా? వాల్మీకిని చంపింది వీళ్ళేనా?

ఉద్రేకంతో శరీరం ఉప్పొంగింది శంభూనాథ్‌కి.

"ఎందుకు బంధించారు నన్ను...?" కసిగా అడిగాడు.

"నిన్ను చంపేయబోతున్నాం!" అన్నాడు తాపీగా మార్టిన్.

"ఏడ్చారు" అన్నాడు శంభూనాథ్.

ఈడ్చి చెంపమీద కొట్టాడు మార్టిన్.

"నువ్వు, నీ బాస్ వాల్మీకి తంగరాజుతో కలిసి ఏదో గూడుపుఠాణీ జరుపుతున్నారు. ఆ తంగరాజు మా బాస్

మీద బుజాపులు సంపాయించలేక యిలా అడ్డదార్లు తొక్కుతున్నాడు. వాల్మీకిని యెంత బెదిరించినా నిజం చెప్పలేదు. పూర్ ఫెలో! ప్రాణం పోగొట్టుకున్నాడు. ఇప్పుడు నీ గతీ అంతే!''

కారు నిర్జనమయిన బంగళా కాంపౌండ్ ముందాగింది. శంభూనాథ్ చేతులు వెనక్కి విరిచికట్టి లోపలికి నడిపించుకెళ్ళేరు.

భయంకరమయిన ముఖంతో, దున్నపోతులా ఉన్న ఒక వస్తాదును చూపి ''వీడి పేరు శ్యామ్. మనుషుల కాళ్ళు, చేతులు ఎముకలు విరిచేయటం వీడి పని'' అన్నాడు మార్టిన్.

ఒక గదిలో కుర్చీలో కూలేశారు శంభూనాథ్‌ని. తాళ్ళతో కట్టి బంధించారు.

''నా టెల్ మి. ఆ తంగరాజు మిమ్మల్నెందుకు కలి శాడు?'' అన్నాడు మార్టిన్ ఉరిమినట్లు.

''ఇది మరీ బాగుంది. తంగరాజు, వాల్మీకిని కలుసు కున్నాడు.''

''షటప్. వాల్మీకి నిన్ను కలుసుకున్నాడు. నాకు సమాధానం కావాలి.''

''దీనితో మీకు సంబంధముందని ఎందుకనుకుంటు న్నారు?''

''నీవిలా మాట్లాడవ్. శ్యామ్!'' అని పక్కకు తప్పు కున్నాడు మార్టిన్.

శ్యామ్, శంభూనాథ్ భుజంమీద చేయివేశాడు.టన్ను బరువు మోపినట్లయింది శంభూనాథ్‌కి. భుజందగ్గర ఉండే కీలును వెదికి పట్టుకున్నాడు శ్యామ్.

భరించలేని బాధ కలిగింది శంభూనాథ్‌కి. భుజం వేరు చేసి కళ్ళో పెట్టేటట్లున్నాడు నిజంగానే!

"చెబుతాను' అన్నాడు ముఖం చిట్లించి, శంభూనాథ్. "స్మగ్లర్‌కింగ్ బాజీరావ్‌ని పట్టుకోవడానికి పథకం వేశాడు తంగరాజు. దానికి మా సహాయం కావాలన్నాడు."

"అలాగా. శ్యామ్!" అన్నాడు మార్టిన్.

భుజం వూడినట్లవుతోంది శంభూనాథ్‌కి. కళ్ళ ముందర రంగుల వలయాలు ఏర్పడుతున్నాయి.

"ఆగండి. చెబుతాను" అరిచాడు శంభూనాథ్.

"చెప్పు!" అన్నాడు మార్టిన్ వికటంగా నవ్వుతూ'

"అది నీతో చెప్పేది కాదు. నీ బాస్‌ని పిలువ్!'. అన్నాడు నాథ్.

"ఇడియట్!" శంభూనాథ్ చెంప ఛెళ్లుమంది. "శ్యామ్!"

"నీ యిష్టం. నన్ను చంపినా అంతే. నీ బాస్‌తో మాట్లాడిన తరువాత నీకే అర్థం అవుతుంది" నిశ్చలంగా అన్నాడు శంభూనాథ్.

అతని కళ్ళల్లోకి సూటిగా చూసాడు మార్టిన్.

"ఆల్ రైట్ వాణ్ని జాగ్రత్తగా చూస్తుండండి. బాస్‌ని పిలుస్తాను" అంటూ బయటకు వెళ్ళిపోయాడు మార్టిన్.

నొప్పెడుతున్న భుజంని చూసుకుంటూ కూర్చుండిపోయాడు శంభూనాథ్.

# 8

తలుపు తెరుచుకొని లోనికి వచ్చిన నరేష్‌లాల్,

శంభూనాథ్‌ని చూసి "ఏమిటిది?" అని అడిగాడు సీరియస్‌గా.

"ఏం చేయను? మీ అనుచరులు నన్ను చంపబోయారు. తప్పించుకోవటానికి నిజం చెప్పడం మినహా మరో మార్గం లేదు. ఆ నిజం మీకు తప్ప యితరులకు తెలియకూడదు."

"మార్టిన్ నా నమ్మిన బంటు" అన్నాడు నరేష్‌లాల్.

"అది మీకే తెలియాలి. అలా కూర్చోండి" అన్నాడు ఎదురుగావున్న ఒక సోఫాను చూపి.

నరేష్‌లాల్ కూర్చున్నాడు. పైప్ తీసి ముట్టించాడు.

"తంగరాజుకి ఒక అజ్ఞాతయువతినుంచి ఫోన్ వచ్చింది..." అంటూ తంగరాజు వాల్మీకిని, వాల్మీకి తనను కలుసుకున్న విషయం, తాను షీలాను కలుసుకున్న విషయం వివరించాడు శంభూనాథ్.

ఆ విషయం ఆశ్చర్యంతో విన్నాడు లాల్.

"జియాలాల్ బ్రతికేవున్న సంగతి రాధికా తెలిసిందా?" అన్నాడు ఆతృతగా.

"అలా లేవుంది ఆమె వాలకం. పదిహేను లక్షలు యిస్తే తప్ప అతని వునికి చెప్పనంది" అని చిన్న అబద్ధం ఆడాడు శంభూనాథ్.

అయిదు నిమిషాలు ఏదో ఆలోచించుకున్నాడు. నరేష్ లాల్. "ఆల్ రైట్ శంభూ! నువ్వు డబ్బుకోసం పని చేసేవాడివని నాకు తెలుసు. ఆ పదిహేను లక్షలుగాక మరో అయిదులక్షలు ఎక్కువే యిస్తాను. నువ్వు ఆ జియాలాల్ ఉనికి కనుక్కొని అతన్ని చంపేయాలి. ఇష్టమేనా?" అన్నాడు.

"చంపడమా?" నిర్ఘాంతపోతూ అడిగాడు శంభూనాథ్.

"అవును. వివరాలడక్కు. మొత్తం ఇరవై లక్షలు. జియాలాల్‌ని చంపాలి ఓ, కే?"

శంభూనాథ్ కళ్ళముందు నోట్లకట్టలు గిర్రున తిరుగుతున్నాయ్. పదిలక్షలు మొత్తం! తంగరాజు తరఫున తాను పని చేస్తున్నట్లు తంగరాజుకింకా తెలియదు. తెలిసినా ఏ, పది, ఇరవై వేలో మహా అయితే యివ్వగలడు. కాని పదిలక్షలు. వదులుకోవడం ఎట్లా? ఎంతకాలం శ్రమ పడితే అంతడబ్బు చూడగలడు?

యాంత్రికంగా తలూపాడు అంగీకరిస్తున్నట్లు.

"గుడ్! ఇకనుంచి నువ్వు నా తరఫున పని చేస్తున్నావు. రేపు మధ్యాహ్నం నీ యింట్లో డబ్బు అందజేయబడుతుంది. మోసం చేయాలని ప్రయత్నించక. ప్రపంచంలో ఎక్కడున్నా పట్టి బంధించగలను. నీ పని జియాలాల్ గురించి తెలుసుకోవడం, అతన్ని చంపి ఆ ఫిల్మ్ నాకు తెచ్చివ్వటం" అన్నాడు నరేష్‌లాల్.

తలూపాడు శంభూనాథ్. "కాని ఒక విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. ఆ యువతి తంగరాజు మనిషితోనే కాంటాక్టు అవుతున్నాననుకుంటోంది. నన్ననుసరించి ఆమె జాడ తెలుసుకోవడానికి ప్రయత్నించొద్దని మీ అనుచరులతో చెప్పండి. నేను తప్ప మరొకరు ఆమెని కలిసినా ఆమెకు అనుమానం రావటం ఖాయం" అన్నాడు శంభూనాథ్ హెచ్చరికగా.

"అలాగే చెబుతాను!" అంటూ బయటికి వెళ్ళాడు నరేష్‌లాల్.

తను యజమాని చేతిల్లో ఖతమవుతాడనుకున్న శంభూనాథ్ నవ్వుతూ కన్పించటంతో అయోమయంలో పడ్డారు లాల్ అనుచరులు.

# 9

మరుసటిదినం ఉదయం పదకొండు గంటలవేళ తలుపు తట్టిన చప్పుడు విని తలుపు తెరిచాడు శంభూనాథ్.

చిన్న బ్రీఫ్ కేస్‌తో లోనికి ప్రవేశించాడు మార్టిన్. "నిన్నటి వరకు శత్రువులం యివాళ మిత్రులయ్యాము! ఎంత చిత్రం!" అనుకుంటూ లోనికి నడిచాడు శంభూనాథ్.

బ్రీఫ్ కేసందించాడు మార్టిన్. తెరిచి చూశాడు నాథ్. కళ్లు జిగేల్ మనిపించాయి నోట్ల కట్టలు. మంచం మీద కూలబడి లెక్క పెట్టాడు. మొత్తం పదిహేను లక్షలు ఉన్నాయి.

"పదిహేను లక్షలు!" అన్నాడు నాథ్.

"ఆమెనుంచి జియాలాల్ ఉనికి తెలుసుకుని, మైక్రో ఫిల్మ్ తెచ్చాక నీ డబ్బు!" అన్నాడు మార్టిన్.

"మరి ఖర్చులకి?" అసంతృప్తిగా అన్నాడు శంభూనాథ్. జేబులో నుంచి నోట్లకట్టలు తీసి అతనికందించాడు మార్టిన్. "పాతిక వేలు. అడ్వాన్స్ కాదులే!" అన్నాడు నవ్వుతూ.

వాటిని లెక్కబెట్టుకుని జేబులో వుంచుకున్నాడు శంభు.

"మరలా ఎప్పుడు కలుస్తావ్ మమ్మల్ని?" అనడిగాడు మార్టిన్.

"బహుశా లాల్ నన్ననుసరించవద్దని చెప్పుంటాడు. అయినా మీరు పూరుకుంటారా?" అన్నాడు వక్రంగా

నవ్వుతూ.

"లేదు. బాస్ ఆజ్ఞ పాటించాల్సిందే!"

"సరే! ప్రోగ్రాం ఫిక్స్ అయ్యాక పిలుస్తాను."

మార్టిన్ వెళ్ళిపోయాక అయిదు లక్షల రూపాయలు తీసి బాత్‌రూంలోని రహస్య అరలో భద్రపరిచాడు. మిగిలిన పదిలక్షలు బ్రీఫ్‌కేస్‌లో వుంచి మూసేశాడు.

సాయంత్రం వరకు షికారుగా తిరిగాడు. ఎనిమిది గంటలకు భోజనం ముగించి అటూ యిటూ తిరిగి, పది గంటలకు షీలా యిచ్చిన ఫోన్ నెంబర్‌కి ఫోన్ చేశాడు.

"మరో పావుగంటలో హోటల్ సుగంధలో 204 రూంలో కలుప్" అంది షీలా.

అన్నట్లుగానే పదింపావుకల్లా హోటల్ ముందాగాడు శంభూనాథ్. 204 రూం ముందు నిలబడి తలుపుతట్టాడు. "కమిన్" అంటూ విన్పించింది. లోపలికి వెళ్ళాడు.

లోపల దేదీప్యమానంగా వెలుగుతున్నాయి లైట్లు. లోపల భువనైక మోహనాంగి ఎదురు చూస్తుందతని కోసం. ఆమెని చూసి ఆశ్చెరువొందాడు శంభూనాథ్.

ఆమెకు పాతిక, ముప్పై ఏళ్ళకంటే ఎక్కువ వయ సుండదని అంచనా వేశాడు. అయినా అంతకన్నా చిన్నదిలా కనబడుతోంది.

అమోఘమయిన అందం ఆమెది. ఎర్రటి పెదిమలు తడిగా మెరుస్తున్నాయ్. బెదిరిన లేడిపిల్లలా కనురెప్పలు టపటప కొట్టుకుంటున్నాయి. ఆమె భారతీయురాలిలా తోచలేదు శంభూనాథ్‌కి.

"మిస్టర్ శంభూనాథ్ డబ్బు తెచ్చారా?" అని అడిగింది సౌమ్యంగా. ఆమె యింగ్లీ ఉచ్చారణ ఎంతో స్పష్టంగా, చక్కగా వుంది.

తాను తెచ్చిన బ్రీఫ్ కేస్ అందించాడు శంభూనాథ్.

డబ్బు లెక్కచూసుకుని, "ఆల్ రైట్. ఉదయం ఫ్లైట్ లో నువ్వు కాబూల్ వెళ్ళు" అంది షీలా.

"నువ్వా?" అడిగాడు ఆశ్చర్యంగా శంభూనాథ్.

"నేనూ ఆ ఫ్లైట్ కే రావటానికి కృషిచేస్తాను. వీలు కాకపోతే మరో ఫ్లైట్ లో వస్తాను. తిరిగి మనం కాబూల్ లోనే బ్లూ మూన్ క్లబ్ లో కలుసుకుందాం."

"ఈ డబ్బుతో వస్తావా?" ఆశ్చర్యంగా ప్రశ్నించిన అతనివంక చూసి మనోహరంగా నవ్వింది షీలా.

"నా ఏర్పాట్లు నాకున్నాయిగదా! అక్కడ ఎదురు చూడు నాకోసం."

"ఒకవేళ నీవు రాకపోతే? ఐ మీన్, రావటం డిలే అయితే...?"

ఆలోచించిందామె. "కాబూల్ కి సుమారు అరవై, డెబ్భై మైళ్ళ దూరంలో 'సరుంగ్' అనే చిన్న గ్రామం ఉంది. అక్కడ ఫ్రాన్సిస్ ఉంటున్నానని చెప్పేడు. అతణ్ని కలుసుకో. జిమాలాల్ వివరాలు చెబుతాడు."

ఆ తరువాత శంభూనాథ్ బయటపడి నరేష్ లాల్ ని కలుసుకున్నాడు.

"నీ ప్రయాణపు ఏర్పాట్లు నేను చూస్తాను. నీ యింటికి వెళ్ళు. మేకప్ మార్చి ఫోటో తీస్తాం" అన్నాడు లాల్.

అతనన్నట్లుగానే మరో గంట తరువాత ఇద్దరు మనుషులు శంభూనాథ్ ఇంట్లోకి ప్రవేశించారు.

గంట కాలంలో శంభూనాథ్ ఆకారం పూర్తిగా మారిపోయింది. కత్తిరించిన జుట్టు, తీసేసిన మీసాలు,

కళ్ళ చివర కణతలదగ్గర ముడతలుపడిన శరీరం, ఎత్తయిన నాశిక, లావుగా ఉన్న పెదాలు, గొంతు క్రిందకు జారిన చర్మపు తోలు అతన్ని నడివయస్సువాణ్ని చేశాయి. జుట్టు అక్కడక్కడ నెరిసింది.

అద్దంలో తనని చూసుకొని విభ్రాంతి పడ్డాడు శంభూనాథ్.

"నువ్వని తెలుసుగనక సరిపోయింది. లేకపోతే ఎవరో అనుకునేవాణ్ని!" అన్నాడు మార్టిన్.

మేకప్‌మన్ వెళ్ళిపోయిన తరువాత ఫోటో తీసి, పాస్‌పోర్ట్ వ్యవహారంలో మునిగిపోయారిద్దరూ.

# 10

"హల్లో! దిసీజ్ కోకిల స్పీకింగ్!" అంది కోకిల ఫోనులో.

"హల్లో కోకిలా! తంగరాజుని మాట్లాడుతున్నా. నీతో విషయం చెప్పాలి. వస్తావా? ఫోనులో చెప్పటం బాగోదు."

"నేనూ మీతో విషయం చెప్పాలి."

"ఏమిటి?"

"వచ్చిన తరువాత చెబుతాను. వెంటనే బయలుదేరుతున్నాను." అంది కోకిల ఫోన్ పెట్టేస్తూ.

అరగంట తర్వాత తంగరాజు యింట్లో, అతని ప్రయివేట్ గదిలో ఉంది కోకిల, తంగరాజుతో బాటు.

"వాల్మీకి హత్యచేయబడ్డాడు వాకబు చేయగా అంతకు ముందు—అంటే చనిపోవటానికి ముందురోజు శంభూనాథ్ అనే వ్యక్తిని కలుసుకున్నాట్ట" చెప్పాడు తంగరాజు.

"శంభూనాధ్ మీ పనికోసం నియమింపబడ్డ వాడా?..."

"ఏమో చెప్పలేను. శంభూనాధ్‌ని కలుసుకుందామను కున్నానుగాని, అతను యింట్లో లేడు."

"అతనేం చేస్తుంటాడు?" అడిగింది కోకిల.

"వోల్డ్ డెల్హీలో ఏదో వర్క్‌షాపు ఉంది. ముప్ఫయి యేళ్ళు వుంటాయి. బలంగా, భారీగా ఉంటాడు."

"అతని గురించి తరువాత విచారించవచ్చుగాని, నేను మాత్రం కాబూల్ పోతున్నాను."

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు తంగరాజు.

"కేసులేమీ లేవు. అక్కడ నా స్నేహితురాలు కమలాప్రధాన్ ఉందిగా. కలుసుకొని చాలా రోజు లయింది," అంది కోకిల.

"నీ యిష్టం. కబురుపెట్టగానే జాగు చేయకుండా వచ్చేయ్."

"కొంపదీసి ఏదయినా కేసు తగిలిస్తారేమిటి? ఆ పని మాత్రం చేయకండి" అంది నవ్వుతూ కోకిల.

అంతలోనే ఫోన్ మోగింది. రిసీవర్ చెవి కానించు కున్నాడు తంగరాజు. అవతలినుంచి చెప్పేది జాగ్రత్తగా విన్నాడు.

"శంభూనాధ్ గురించి నా సొంత మనుషుల్ని నియ మించాను. అతని జాడ తెలియలేదుగాని, అతని ఇంట్లోకి మాత్రం మార్టిన్, మరో వ్యక్తి వెళ్ళి వచ్చారట" చెప్పాడు తంగరాజు.

"మార్టిన్? అంటే నరేష్‌లాల్ అనుచరుడు కదూ?

అతనికి శంభూనాథ్‌తో పనేమిటి?" అంది కోకిల ఆశ్చర్యపోతూ.

తంగరాజుకికూడా నరేష్‌లాల్‌కి యిందులోని ఇంట్రెస్ట్ యేమిటో అర్థం గాలేదు. ఆ యువతి గురించి తరువాత సమాచారమే తెలియలేదు. ఇప్పుడేం చేసేట్లు?

కోకిల వెళుతున్నానని చెప్పినా పరధ్యానంగా "ఊఁ" అన్నాడు.

## 11

స్థానిక కాలమానం ప్రకారం ఉదయం ఆరుగంటలకు కాబూల్‌లో కాలు పెట్టాడు శంభూనాథ్, మారు వేషంలో. అతడి పాస్‌పోర్ట్, వీసా మొదలయినవి ఫోర్జరీ అని ఎవరూ కనుక్కోలేకపోయారు.

ప్రస్తుతం ఈ వేషంలో శంభూనాథ్ పేరు "లోహితా మిత్రా". పెద్ద బిజినెస్‌మన్. ఇండియాలో ఉన్న 'కంఫర్ట్ ఇండస్ట్రీస్' తరఫున ఆఫ్ఘనిస్తాన్‌లో ఒక ఫ్యాక్టరీ పెట్టే నిమిత్తం పరిశీలనలు జరపటానికి వచ్చినట్లు తెలియ చేయబడింది.

అందుకు కావలసిన కాయితాలు తప్ప మరొకటి లేవు శంభూనాథ్ వద్ద. ఎవరయినా అనుమానించి అతడి గది సోదా జరిపినా నిజ వివరాలు లభ్యం కావు.

తనకు రిజర్వ్ చేయబడిన 'హోటల్ ఆలం'లోని సూట్‌లో నరేష్‌లాల్ సూచించినట్లు రెండురోజులు విశ్రాంతి తీసుకున్నాడు.

రెండురోజులు యెదురుచూసినా షీలా జాడ తెలియ లేదు. రెండవరోజున ఒక టెలిగ్రాం అందింది.

కోడ్‌లో ఉన్న దాని సారాంశం— షీలాని మర్చిపొమ్మని—అధికారులు ఆమెని పట్టుకోగా, తాము సహా

చేసినట్లు. ప్రస్తుతం పోలీసులు ఆరాతీస్తున్నట్లు తెలియ చేసి, జాగ్రత్తపడమన్నాడు మార్టిన్.

దీర్ఘంగా నిట్టూర్చాడు శంభూనాథ్. ఇహ తాను ఫ్రాన్సిస్‌ని కలుసుకోవాలి. ఆ పనిమీదే బయలుదేరుతూ టాయ్‌లెట్ అయి బార్‌లోకి వచ్చాడు శంభూనాథ్.

బీర్ తాగుతుండగా "హాలో" అంటూ విన్పించింది వెనుకనుంచి.

తిరిగి చూశాడు శంభూనాథ్ ఆశ్చర్యపోతూ.

ముప్ఫైయేళ్ళయువతి నవ్వుతూ నిలబడి వుంది.

"హాలో! నా పేరు కోకిల!" అంది తనను తాను పరి చయం చేసుకుంటూ.

"నా పేరు లోహితామిత్రా. మిమ్మల్నెక్కడో చూసినట్లుందే?" అన్నాడు.

"మీరొచ్చిన ఫ్లైట్‌లోనే వచ్చాను. బోర్‌గా ఉంది. కంపెనీ ఇస్తారా?" అంది నవ్వుతూ.

అంతటి అందగత్తె అడిగినందుకు మరొకప్పుడయితే ఎగిరి గంతేసేవాడే కాని, ప్రస్తుతం ఇబ్బందిలో పడ్డాడు శంభూనాథ్. ఇబ్బందిగా అటూ యిటూ చూశాడు అతను. అతనిదృష్టి బార్‌లో ఒకమూలగా ఏదో తాగుతూ తమవంక పరీక్షగా చూస్తున్న ఒక మనిషిమీద పడింది. శంభూనాథ్ తనను చూడగానే చటుక్కున తల తిప్పు కున్నాడు.

అతణ్ని గుర్తించాడు శంభూనాథ్. రజాక్ ఇదివరకు ఇండియాలో పాకిస్థాన్ ఏజంటుగా పనిచేసి, పారిపోయి వెళ్ళాడు. ఇక్కడెందుకున్నాడు? తనెవరో గ్రహించాడా?

శంభూనాథ్ సమాధానం యివ్వకపోవటంతో అతను చూస్తున్న వేపుకు చూసింది కోకిల.

తేరుకుని అన్నాడు శంభూనాథ్. "మీకు కంపెనీ యివ్వటానికి నాకు అభ్యంతరంలేదు, గాని నాకు బోలెడు పనులున్నాయి" అంటూ తప్పించుకో చూశాడు.

"జస్ట్ హాఫ్ ఏ నవర్!" అంది కోకిల అర్థింపుగా. కాదనలేకపోయాడు శంభూనాథ్.

ఇద్దరూ ఒక మూల కూర్చొని తింటూ, తాగుతూ కబుర్లు చెప్పుకున్నారు. నలభై నిముషాల తరువాత అర్జెంట్ పని ఉందని చెప్పి వెళ్ళిపోయాడు శంభూనాథ్.

అతను దూరంగా వెళ్ళగానే ఆమె దగ్గరకు నడిచాడు రజాక్. "అత నెవరో తెలుసా నీకు?..." అని అడిగాడు.

"అతని పేరు లోహితామిత్రా. కంశార్ట్ ఇండస్ట్రీస్ తరఫున వచ్చాడు" అంటూ వివరాలు చెప్పింది కోకిల.

"నో!" అంటూ నవ్వాడు రజాక్. "నీ వంటి డబుల్ ఏజంట్ మారువేషంలో ఉన్న మనిషిని కనుక్కోలేకపోవటం షేమ్. అతనే మీరు వెదుకుతున్న శంభూనాథ్" అన్నాడు.

అదిరిపడింది కోకిల. "నో! శంభూనాథ్ చనిపోయాడు. నరేష్‌లాల్ మనుషులు చంపేశారు. తంగరాజు కూడా అదే నిర్ధారించాడు" అంది కోకిల ఉద్వేగంగా.

"అలా అని మీరనుకుంటున్నారు. కాని నా కతని అలవాట్లు, నడక గుర్తుంది. అతని గది సోదా చేద్దాం

పద. అతను నిజంగా కంఫార్ట్ ఇండస్ట్రీస్ తరఫున వచ్చి వుంటే మాత్రం తప్పకుండా శంభూనాథే."

"ఎందుకలా అనుకుంటున్నావ్?" అంది విస్మయంగా కోకిల.

"కంఫార్ట్ ఇండస్ట్రీస్‌లో నరేష్‌లాల్ పార్టనర్. అతని తరఫున శంభూనాథ్ పని చేస్తున్నాడు."

"కాని తంగరాజు..."

"శంభూనాథ్ డబ్బుకి, ఆడదానికి లొంగే ఘటం. ఇతనికి ముఖ్యమయిన సమాచారం ఏదో అంది వుంటుంది. నరేష్‌లాల్ డబ్బు ఎర చూపి లొంగదీసుకుని ఉంటాడు. అతని తరఫున పని చేస్తున్నాడన్నది ఖాయం. నాకు తెలిసినంతవరకు ఇండియా తరఫున ఎవరూ యిక్కడ ఇండస్ట్రీస్ పెట్టడానికి ముందుకు రాలేదు."

కోకిల ముఖం పాలిపోయింది. ఆలోచించేకొద్దీ రజాక్ మాటల్లోని సత్యం బోధపడసాగింది.

"రజాక్!" అంది ఆందోళనగా.

"నీవేమీ కంగారు పడకు. ఇప్పుడు మనపని మరింత సులభం అయింది. నీ అందచందాలతో వీణ్ని లొంగదీసుకో. నమ్మించు. ఆ జియాలాల్ ఉనికి కనుక్కో. తరువాత ఎంత మంది నరేష్‌లాల్‌లు వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు" అన్నాడు రజాక్.

కోకిల అతను నిజంగా శంభూనాథ్ అంటే నమ్మలేక పోతోంది. ఉచ్చారణ, నడక అన్నీ మారినా కొన్ని అలవాట్లు మాత్రం మానుకోలేకపోయాడు శంభూనాథ్.

రజాక్ చెప్పేది ఎంతవరకు నిజం—అనుకుంటూ ఆలోచనలో పడింది ఆమె. ఆమెనలా వదిలేసి వెళ్ళి పోయాడు రజాక్.

# 12

కోకిలని విడిచి బయటకి వచ్చిన శంభూనాథ్ కి హఠాత్తుగా గుర్తుకొచ్చింది ఆమె పేరు ఎక్కడ విన్నాడో.

ఇండియా యింటలిజన్స్ విభాగంలో అటువంటి పేరు గల ఒకతె వున్నట్లు తను విన్నాడు. కొంతదీసి ఆమే, ఈమె ఒకరు కాదుగదా? తనెవరో తెలుసుకుని తంగరాజే పంపించాడా?

ఆలోచించుకుంటూ రెంట్ కి తీసుకున్న కారులో ఎక్కి బయలుదేరాడు. 'సరుంగ్' గ్రామం వైపు సాగిపోయింది కారు.

'సరుంగ్' చాలా చిన్న గ్రామం. అయిదారు వందలు కంటే ఎక్కువ జనాభా వుండరు. అయితే అక్కడ శంభూనాథ్ కి కావలసిన ఫ్రాన్సిస్ అనే మనిషి దొరక లేదు. ఆ పేరుగలవాళ్ళు ఆ వూళ్ళో ఎవరూ లేనట్లు తెలియడంతో నిర్ఘాంతపోయాడు శంభూనాథ్.

అంతేగాదు, షీలా అనే యువతి తామెరుగమన్నట్లు, ఆ గ్రామానికి ఎప్పుడూ రాలేదన్నట్లు తెలియడంతో షీలా తనతో అబద్ధం చెప్పివుంటుందా అని అనుమానించాడు శంభూనాథ్.

కాని ఆమె ముఖం చూస్తే అలా తోచలేదు తనకి. ఫ్రాన్సిస్ జియాలాల్ స్నేహితుడని చెప్పింది. బహుశా, తనవల్ల జియాలాల్ కి ప్రమాదం రావచ్చుని మారుపేరుతో వ్యవహరిస్తున్నాడేమో! పోనీ షీలాకయినా నిజం చెప్పివుండాల్సింది. ఇప్పుడా ఫ్రాన్సిస్ అసలు పేరేమిటో తెలియదు. అతణ్ని కలుసుకోవటం ఎలా?

షీలా క్లబ్ డాన్సర్ గా పనిచేసిన విషయం గుర్తుకె

వచ్చింది. అయితే క్లబ్ పేరు చెప్పలేదు. తనూ అడగ లేదు. వెంటనే కాబూల్ వచ్చి రెండు, మూడు నైట్ క్లబ్‌లలో వాకబు చేశాడు. చివరికి షీలా ఆచూకి దొరికింది.

షీలాతో బాటే ఆ క్లబ్‌లో పనిచేసే మనిషి, షీలా స్నేహితురాలయిన ఒకావిడ షీలా గురించి చెప్పింది శంభూనాథ్‌తో.

"జోరీ అనే మనిషి షీలాకోసం తరుచూ వస్తుండే వాడు. వాళ్ళిద్దరూ మంచి ఫ్రెండ్స్. త్వరలోనే వివాహం కూడా చేసుకోదల్చుకున్నారు. జోరీగాక మరో బాయ్ ఫ్రెండ్ షీలాకి వున్నట్లు తెలియదు" అంది ఆమె.

"జోరీ ఉండేది ఎక్కడ?" అడిగేడు శంభూనాథ్.

"సరుంగ్ గ్రామంలో" అన్న ఆమె సమాధానం అతనికి ఆశ్చర్యం కల్గించలేదు. మరికొన్ని వివరాలు తెలుసుకుని తన గదికి తిరిగివచ్చాడు. కాని గదిని ఎవరో సోదా చేసినట్లనిపించటంతో కోకిల, రజాక్ అతని కళ్ళ ముందు మెదిలారు.

# 13

తలుపు తట్టిన చప్పుడుకి "కమిన్" అంది కోకిల. లోపలికి వచ్చాడు రజాక్. అతని చేతిలో ఎర్రటి కాగితం, ఒక కవరు వుంది.

"తంగరాజు పంపించాడు" అని ఆ ఉత్తరాన్ని ఆమె ఒళ్ళోకి గిరవాటు వేశాడు రజాక్. అందుకొని కోడ్‌లో రాయబడిన ఆ ఉత్తరాన్ని చదువుతుంది కోకిల. దాని సారాంశం క్లుప్తంగా యిది—

"ఎయిర్‌పోర్ట్‌లో రీటా అనే యువతి అనుమానాస్పదంగా కన్పించటంతో కస్టమ్స్‌వాళ్ళు సోదా చేశారు.

సూట్ కేస్ చుట్టూ అమర్చిన ఒక రహస్య అరలో ఇండియన్ కరన్సీని కనుగొనటంతో రీటాని అరెస్ట్ చేసి తీసుకుపోతుండగా ఎవరో ఆమెని కాల్చి చంపారు.

ఆమె కాబూల్ కు సంబంధించిన మనిషని తెలియటంతో ఇంటలిజన్స్ విభాగానికి అప్పగించారు కేసుని. రీటాయే తనకు ఫోన్ చేసివుండాలని జరిగిన పరిశోధనలని బట్టి నిర్ధారణకు వచ్చాడు తంగరాజు. అంతేగాదు, ఆమె దగ్గర దొరికిన నోట్లు కొత్తవి కావటంవల్ల వాటిని ఎవరు, ఎప్పుడు డ్రా చేశారో వాకబు చేయగా నరేష్‌లాల్ కి సంబంధించిన ఒక ఏజన్టు దానిని డ్రా చేసినట్లు, అయితే దోవలో సూట్ కేస్ పోయినట్లు పోలీస్ రిపోర్టు యిచ్చినట్లు తెలిసింది.

అయితే నరేష్‌లాల్ తనమీద అనుమానం రాకుండా యిలా చేసివుంటాడని గ్రహించాడు తంగరాజు. అంతేగాక లాల్ కూడా రంగంలో వున్నట్లు రూఢి అవుతోంది. ఈ విషయాలను ఆరాతీయవలసిందిగా కోకిలను కోరుతూ సహాయంగా 'జోగ్లేకర్' అనే ఏజంటుని పంపిస్తున్నట్లు తెలియచేశాడు తంగరాజు. రీటా యిచ్చిన అడ్రసుకూడా పొందుపరచబడింది.

ఆ ఉత్తరం చదివి కంగారుపడింది కోకిల. రజాక్ మొహంకూడా వాడిపోయింది.

"పీడసాధ్యం కాలా. కొంచెం కొంచెం చేరువవుతున్నాదే!" అనుకుంటూ "పోనీ ఒకపనిచెయ్. జోగ్లేకర్‌ని ఎయిర్‌పోర్ట్‌లో కలుసుకుని ఇక్కడ కాకుండా మరోచోట దిగేటట్లు చూడు. శంభూనాథ్ గురించి చెప్పి నీతో తిరిగితే అనుమానం వస్తుందని వేరేచోట దిగమని చెప్పు. తరువాత ఏం చేయాలో ఆలోచిద్దాం!"

కోకిలకీ ఆ ఆలోచన సబబుగా తోచింది.

"సరే! ఈ రోజే జోగ్లేకర్ వస్తున్నాడు" అంటూ టైం చూసుకుంది కోకిల. "ఇంకా రెండు గంటల టైముంది. నేనే వెళ్ళి రిసీవ్ చేసుకుంటాను" అంటూ టాయ్‌లెట్ అవటంలో మునిగిపోయింది కోకిల.

రజాక్ వెళ్ళిపోయాడు అక్కడ నుంచి.

## 14

"హలోవ్" అన్నాడు మార్టిన్ నవ్వుతూ.

మార్టిన్‌ని, అతనిప్రక్క శ్యామ్‌ని చూసి ఆశ్చర్య పోయాడు శంభూనాథ్.

"మీ రా? ఎప్పుడొచ్చారు? ఎందుకొచ్చారు?" అన్నాడు ఆశ్చర్యపోతూ.

"బాస్ నీకు సహాయంగా పంపించారు. ఇకనుంచి నువ్వు చేసే ప్రతిపనిలోనూ మేము తోడుండాల్సిందే" అన్నాడు మార్టిన్ కుటిలంగా నవ్వుతూ. శ్యామ్‌కి మొదటినుంచి మాటలు తక్కువే.

"సంతోషించాంగాని, షీలాని ఎందుకు చంపారు? ఆ ఫ్రాన్సిస్‌గాడి జాడ తెలుసుకునేసరికి తాతలు దిగి వచ్చారు" కోపంగా అన్నాడు శంభూనాథ్. అతనికి హాత్యలంటే యిష్టం లేదుకూడా.

"సారీ గురూ! చంపక తప్పలేదు. గొప్ప తెలివిమంతు రాలిలా డబ్బుతోసహా రాబోయింది. కస్టమ్స్‌వాళ్ళు పట్టు కున్నారు. అది పట్టుబడితే ఏమవుతుంది? ఈ డబ్బు తంగ రాజే పంపాడని చెప్పిందనుకో! దానితో కథంతా బయటకొస్తుంది. అందుకే చంపక తప్పలేదు."

"గొప్పపని చేశారు. మీరిద్దరూ నాతో తిరగటం

చూస్తే కొంపలంటుకుంటాయి. పాకిస్థాన్ ఏజంటు రజాక్ నా వెంటబడుతున్నాడు'' అంటూ కోకిల సంగతి కూడా చెప్పాడు శంభూనాథ్.

''ఆ జియాలాల్ సంగతి పాకిస్థాన్‌కి కూడా తెల్సిందన్నమాట. తాను కూడా ఆ మైక్రోఫిల్మ్‌ని దక్కించుకోవాలని తంటాలు పడుతున్నారు'' అన్నాడు కనీగా మార్టిన్.

తర్వాత ముగ్గురు కలిసి కారులో 'సరుంగ్' గ్రామం బయలుదేరారు.

'సరుంగ్' గ్రామ పరిసరాల్లోకి రాగానే కారాపాడు శంభూనాథ్. ''యిక్కడి నుంచి కాలినడకన వెళ్ళి జోరీని కలుసుకుంటా. మనల్ని యింకెవరయినా అనుసరిస్తున్నారేమో వాచ్ చేయండి'' అంటూ గ్రామంలోకి బయలుదేరాడు.

ఈసారి అతనికి 'జోరీ' అడ్రసు తెలిసింది సులభంగానే. జోరీ యింటిముందాగి తలుపుతట్టాడు. పద్దెనిమిదేళ్ళ యువకుడొకడు తలుపు తెరిచి ఏం కావాలన్నట్లు చూశాడు.

''నా పేరు శంభూనాథ్, జోరీ వున్నాడా?'' అన్నాడు నాథ్.

''లేరు'' అంటూ తలుపు మూయబోయాడు అతను.

''నన్ను షీలా పంపింది'' అన్నాడు శంభూనాథ్ చటుక్కున. తలుపు మూయబోతున్న అతను ఆగి, పరీక్షగా చూసి ''లోనికిరండి'' అన్నాడు.

లోపల చీకటిగావుంది. ''ఫ్రాన్సిస్ జోరీ మా చిన్నాన్న. షీలా తరఫున ఎవరయినా వస్తే తీసుకు రమ్మని చెప్పేడు'' అన్నాడు ఆ యువకుడు.

"నీ పేరేమిటి? జోరీ యిక్కడ లేడా?" అన్నాడు శంభూనాథ్ పరీక్షగా లోనికి చూస్తూ.

"నా పేరు లూథర్. అంకుల్ ఈ యింట్లో లేరు అంటూ బయటికి దారితీశాడతను. అతన్ని అనుసరించాడు శంభూనాథ్. వీధి మొగన నిలబడివున్న మార్టిన్ తమని గమనించటం చూశాడు నాథ్.

నాలుగయిదు సందులు, గొందులు తిప్పి, దాదాపు గ్రామం చివరవున్న ఒక రాతి యింట్లోకి తీసుకుపోయాడు లూథర్, శంభూనాథ్ని.

లోపల రెండు, మూడు గదులున్నాయి. ఒక గదిలో కొవ్వొత్తి వెలుగుతోంది. ఆ వెలుగులో దాదాపు నలభై ఏళ్ళ వ్యక్తి, అతనికెదురుగా పాతికేళ్ళ యువతి మరొకామె కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఆ వ్యక్తి జోరీ అయివుండాలని భావించాడు శంభూనాథ్.

కాని ఆ ఆడమనిషిని చూసి నిశ్చేష్టుడయిపోయాడు. ఆమె శాంతి!

# 15

"అంకుల్ షీలా పంపిన మనిషి వచ్చారు" అన్న మాటలు విని తలలు తిప్పి చూశారు జోరీ, శాంతిలు.

"నా పేరు శంభూనాథ్" అన్నాడు శంభూనాథ్ ముందు కడుగులు వేస్తూ. "స్టాప్ దేర్" అరిచింది శాంతి. ఆమె చేతిలో తుపాకి ప్రత్యక్షమయింది. "నో నువ్వు శంభూనాథ్వి కావు!" అంది తీవ్రంగా.

నవ్వాడు శంభూనాథ్ "శాంతీ! నువ్విక్కడి ప్రత్యక్షం గావటం ఆశ్చర్యంగా వుంది. అయిదునిమిషా

లాగితే నేనెవరో తెలుస్తుంది. కొబ్బరి నూనె వుందా?"
అని అడిగాడతను.

లూథర్ అతన్ని ప్రక్క గదిలోకి తీసుకుపోయాడు. పదినిముషాల తరువాత తన నిజస్వరూపంతో ప్రత్యక్షమయిన శంభూనాథ్‌ని చూసి ఆశ్చర్యంతో నిలబడి పోయింది శాంతి.

"మైగాడ్! వండ్రఫుల్ మేకప్" అన్నాడు జోరీ. ముగ్గురు కుర్చీలలో కూర్చున్నారు. శంభూనాథ్‌కి కూడా టీ ఆఫర్ చేశాడు జోరీ.

షీలాను తను కలుసుకున్న విధానం చెప్పి, ఆమె మరణించిందని చెప్పాడు.

"పూర్ గర్ల్. నాకోసం ప్రాణాలయినా యిస్తానేది" నిట్టూర్చాడు జోరీ.

"మీ కోసం యిదివరకోసారి యిక్కడకు వచ్చాను. ఫ్రాన్సిస్ అన్న మనిషే లేడన్నారు."

"అవును. ఫ్రాన్సిస్ జోరీ నా పూర్తి పేరు. జోరీగానే అందరికీ తెలుసు. నేనయినా కొద్ది నెలలే అవుతుంది యిక్కడకు వచ్చి" అన్నాడు జోరీ.

"ముందు మనం జియాలాల్‌ని కలుసుకోవాలి. నా వెంట పాకిస్థాన్ ఏజంట్లు పడుతున్నారు" అంటూ జరిగినది చెప్పాడు.

"మైగాడ్! జియాలాల్ గురించి చాలామందికి తెలిసి పోయిందన్నమాట" అంది శాంతి విభ్రమంగా.

"శాంతీ! జియాలాల్‌కి నీకు బంధుత్వమేమన్నా వుందా? అక్కడ మాయమయి యిక్కడెలా ప్రత్యక్షమయ్యావ్?" కుతూహలంగా అడిగాడు శంభూనాథ్.

"జియాలాల్ భార్త్రి మా పెద్దన్నయ్య. చిన్నన్నయ్య ఇండియన్ ఆర్మీలో పనిచేస్తూ యుద్ధంలో చనిపోయాడు. పెద్దన్నయ్య చైనానుంచి తప్పించుకుని అష్టకష్టాలుపడి యిక్కడకు చేరుకున్నాడు. తనకోసం రెండు దేశాల ఏజంట్లు వెదుకుతున్నారని తెలుసు.

ఫ్రాన్సిస్ జోరీ, ఆయన ఒకప్పుడు ఫ్రెండ్స్. ఆ స్నేహాన్ని పురస్కరించుకుని జోరీని కలుసుకున్నాడు. జోరీ ఆయనని ఒక పల్లెలో ఉంచి రహస్యంగా నాకు కబురు చేశాడు. అప్పటికే పెద్దన్నయ్యను రకరకాల జబ్బులు పట్టుకుని బాధించి, పీల్చి పిప్పిచేస్తున్నవి.

తన దగ్గరున్న మైక్రోఫిల్మ్‌ను తంగరాజుగారి దగ్గరకు చేర్చటమే జీవితాశయం అని చెప్పేవాడు. నేను చేరుస్తానంటే ఒప్పుకోలేదు. ప్రమాదకారులయిన గూఢచారుల మధ్య యిరుక్కోవటం యిష్టంలేదని తంగరాజు గురించి, వాల్మీకి గురించి, మీ గురించి కూడా చెప్పేవాడు.

మీ గురించి చెబుతూ తప్పకుండా మిమ్మల్నే పంపుతాడని, మీ అంత నమ్మకస్తుడు మరొకరు దొరకరని చెప్పేవాడు.

ఈ సంగతి జోరీతో చెప్పి నిన్ను కలుసుకున్నాను. అన్నయ్య నీ గురించి చెప్పింది నిజమని తేలింది వాకబు చేస్తే. నేనే నిన్ను అన్నయ్యకు సహాయంచేయమని కోరేదాన్నే గాని, వాల్మీకిని కలుసుకున్నావని తెలిసి వచ్చేశాను. తరువాత తెలిసింది జోరీ అన్నయ్య ట్రీట్‌మెంట్‌కి డబ్బు చాలక షీలాని పంపించాడు డబ్బుకోసం. ఆమె తంగరాజుతో చేరానికి దిగింది. నేను యిక్కడకు వచ్చేశాను."

ముగించింది శాంతి.

"అవును బాబు! మాకు వేరే ఉద్దేశంలేదు. కేవలం జియాలాల్‌ని బ్రతికించడానికోసమే అలా చేశాము. కాని..." ఆగిపోయాడు.

శంభూనాథ్ హృదయం బద్దలవుతోంది. అతనిలో ఏ మూలోవున్న మానవత్వం బయటికి వుబుకుతోంది. తన గురించి జియాలాల్, శాంతితో అన్న మాటలు పదేపదే మారుమోగుతున్నాయి.

"నీ అంత నమ్మకస్తుడు లేడు... లేడు... లేడు"... కాని తన అసలు రూపం తెలిస్తే? జియాలాల్‌కి తనకి వున్న పరిచయం స్వల్పం. కాని స్వల్పానికే తనమీద ఆశలు పెంచుకున్నాడు. తనేం చేయబోతున్నాడు?

నరేష్‌లాల్, మార్టిన్, రజాక్‌లు కళ్ళముందు మెదిలారు. జియాలాల్ ముఖం దీనంగా కనపడుతోంది.

తల విదిల్చి లేచినిలబడ్డాడు శంభూనాథ్.

"ఆల్‌రైట్ శాంతి! ముందు లాల్‌ని కలుసుకుందాం. అతనికోసం చాలా గుంటనక్కలు ఎదురుచూస్తున్నాయ్" అన్నాడు.

జోరీ, శాంతికి సైగచేశాడు. శంభూనాథ్, జోరీతో విషయం వివరించి జాగ్రత్తగా ఉండమని వెళ్ళిపోయాడు.

ఇంటి వెనుక నుంచి బయట పడగానే మార్టిన్ ప్రత్యక్షమయ్యాడు వికృతమైన దరహాసంతో. "గుడ్! నువ్విలా చేస్తావని నాకు తెలుసు" అన్నాడు.

చటుక్కున రివాల్వర్ లాగి అతని తలమీద బాదాడు శంభూనాథ్. మూలుగుతూ క్రిందపడ్డాడు మార్టిన్.

"ఎవరతను?" అంటోంది శాంతి. "దోవలో చెబు

తాను పద!'' ఆమె రెక్కపట్టుకుని పరుగెత్తాడు శంభూనాథ్.

ఇద్దరూ ఆ సందుచివర తుప్పలమాటున ఆగివున్న కారు ఎక్కారు. శాంతి డ్రైవింగ్ తీసుకుంది. వాళ్ళిద్దరు గాక లోపల మరో మనిషి కూడా వున్నాడు, యాభైఅయిదే ళ్ళుంటాయి అతనిది.

''అన్నయ్య యితని దగ్గరే వుంటున్నాడు. అడవిలో దారిచూపే గైడ్ కూడా యితనే. పేరు మాసాయ్!'' అంటూ పరస్పర పరిచయం చేసింది శాంతి.

మార్టిన్ తేరుకునే సరికి దూరంగా కారు వెళ్ళి పోవటం విన్పించింది. శంభూనాథ్‌ని తిడుతూ శ్యామ్ దగ్గరకుపోయి చెప్పాడు.

ఇద్దరూ జోరీ ఇంట్లోకి ప్రవేశించారు. జోరీ, లూథర్‌లు మకాం ఎత్తివేసే ప్రయత్నంలో వున్నారు, వారిని చూసి అదిరిపోయారు.

రివాల్వర్ తీసి అన్నాడు మార్టిన్. ''శంభూనాథ్ జియాలాల్ దగ్గరకు పోయాడు అని మాకు తెలుసు. మమ్మల్ని కూడా అక్కడికి చేర్చండి. లేకపోతే యిద్దరు యిక్కడే చస్తారు.''

వారి ఆకారాలు చూసినప్పుడే పైప్రాణాలు పైనే పోయాయి వారికి. జోరీ మాట్లాడలేదు. అతని ముఖం మీద కొట్టాడు మార్టిన్.

''నేను చూపుతాను!'' అన్నాడు లూథర్.

''నో! నో!'' అరిచాడు జోరీ కంగారుగా.

''ఫరవాలేదు రండి. మా ప్రాణాలకంటే లాల్ ప్రాణాలు ఎక్కువేమీ గాదు'' అన్నాడు లూథర్ కదులుతూ.

అతనితో బాటు కదిలారు యిద్దరు.

ముగ్గురు కారు ఎక్కారు. "మెయిన్ రోడ్డు మీదగా పొమ్మన్నాడు లూథర్. "వాళ్ళు వెళ్ళింది యిటుగాదు!" ఉరిమాడు మార్టిన్.

"మనం అడ్డదారిన పోతున్నాం" జవాబిచ్చాడు లూథర్.

కొంతదూరం పోయాక మెయిన్ రోడ్ వదిలి అడివి లోకి నేలమీద దిగింది కారు. నేలంతా తడితడిగా, చిత్తడి నేలమాదిరిగా వున్నది.

"జాగ్రత్త! ఒకే స్పీడ్ కంటిన్యూ చెయ్యండి. లేకపోతే మట్టిలో దిగబడిపోతుంది కారు" హెచ్చరించాడు లూథర్.

గంటన్నరపాటు ఆ అరణ్యంలో ప్రయాణించారు.

హఠాత్తుగా టర్న్ తిరిగి ఎదురుగా చెట్టు కన్పించే సరికి అలవాటుగా బ్రేక్ తొక్కేశాడు మార్టిన్.

టక్కున ఆగింది కారు. దానితోపాటే వెనుక చక్రాలు మెత్తగా యిసుకలో కూరుకుపోయి నట్లయ్యాయి.

"డామిట్" తిట్టుకున్నాడు మార్టిన్.

"ఇలా కూర్చుంటే లాభంలేదు. చుట్టుప్రక్కల పుల్లల్ని ఏరి చక్రాలక్రింద పేర్చండి ముందు" అన్నాడు లూథర్.

ముగ్గురూ చెట్లకొమ్మల్ని విరుస్తూ, పుల్లల్ని పోగుచేస్తూ గడిపారు. అరగంట తరువాత గాని తామిద్దరమే మిగిలినట్లు గుర్తించాడు మార్టిన్.

లూథర్ మీద అంతులేని కోపం వచ్చింది. అయిదారు

సార్లు గొంతు చించుకుని అరిచి లూథర్ పారిపోయాడని నిర్ణయించుకున్నారు.

ఏ చెట్టు చూసినా ఒకే మాదిరిగా వుంది. అడవిలో నుంచి బయటపడే మార్గం కన్పించలేదు. చీకటి పడుతోంది.

ఆ సరికే శాంతి, శంభూనాథ్‌లు జియాలాల్ వుంటున్న గ్రామం సమీపించారు.

# 16

"డామిట్! జోరీ కూడా తప్పించుకున్నాడు" అన్నాడు రజాక్ నిస్పృహగా. చేతికందిన ఫలం నోటి కందకుండాపోయినట్లు జోరీనేగాక శంభూనాథ్ కూడా మాయం కావడంతో తల తిరిగిపోయిందతనికి.

"ఈ పాటికి జియాలాల్‌ని చేరుకొని వుంటారు!" తనలో తను గొణుక్కున్నాడు అతడు.

"రజాక్! నాదో ఐడియా!" అన్నాడు మునీర్‌ఖాన్. అతను రజాక్‌తో పనిచేస్తున్న మరో ఏజంటు.

ఏమిటన్నట్టు చూశాడు రజాగ్.

"శంభూనాథ్, జోరీలని ఈ అడవిలో వెదకటం మనవల్లకాదు. వాళ్ళు ఖచ్చితంగా లాల్ దగ్గరికే పోయి ఉంటారు. అంచేత కొంతమంది దారి తెలిసిన మనుషులని అడవుల్లో అక్కడక్కడ వుంచి వారితో వైర్‌లెస్ సంబంధాలు పెట్టుకుందాం. వాళ్ళకంట పడకుండా శంభూనాథ్ బయటికి రాలేడు. ఇవాళ కాకపోయినా రేపయినా రాక తప్పదుగదా!" అన్నాడు మునీర్‌ఖాన్.

రజాక్‌కి ఆ సలహా ఎంతో నచ్చింది. వెంటనే ఆ ఏర్పాట్లు కావించబడ్డాయి.

దారులు తన్నుంగా తెలిసిన కొంతమంది ఆఫ్ఘన్స్ తుణాలమీద సేకరించబడ్డారు. వారికే విధంగా రిపోర్టు యివాల్సింది చెప్పి, అడవిలోకి తోలాడు మునీర్ ఖాన్. వాళ్ళ ప్రతిఒక్కరి దగ్గర టూ-వే వాకీ-టాకీలున్నాయి.

ఈ ఏర్పాట్లతో శంభూనాథ్, జియాలాల్ లు తమకు చిక్కుతారన్న భరోసా ఏర్పడింది రజాక్ కి.

ఆదే సమయంలో చిన్నగూడాన్ని సమీపించింది శాంతి నడుపుతున్న కారు. దట్టమయిన అడవిమధ్యలో చెట్లకు, గుడిసెలకు తేడా లేకుండా నిర్మించబడి ఉందా గూడెం. మొత్తం పాతిక, యిరవై కుటుంబాలకంటే ఎక్కువ వుండవు.

"థాంక్ గాడ్!" అంది శాంతి గూడెం దగ్గరికి రాగానే.

"ఎందుకు?" అన్నాడు శంభూనాథ్.

"ఎందుకేమిటి? ఈ అడవిలో చాలా కష్టం ప్రయాణించటం. టైరు నేలలోకి దిగుతుంటాయి. అటువంటి దేమీ కలుగనందుకు మనం సంతోషించాలి."

"దేవుడి దేముంది? నీ డ్రైవింగ్ ప్రతిభ" అన్నాడు నవ్వుతూ నాథ్.

"నాకూ అలవాటు కావడానికి చాలా కాలం పట్టింది" అంది శాంతి.

కారాగిన చప్పుడుకి గూడెం ప్రజలు గుడిసెల్లోకి తప్పుకున్నారు. 'మాసాయ్'ని చూడగానే వారి హృదయం తేలికపడి ఒకొక్కరే బయటకొచ్చారు.

ఒక వెడల్పయిన గుడిసెలోకి దారి తీశాడు 'మాసాయ్'.

లోపల ప్రమిదకంటి దీపం వెలుగుతోంది. ఆ కాంతిలో మంచంమీద పడుకొని ఉన్న మనిషాకారం ఒకటి కనబడుతోంది. ఆ ఆకారం, అస్థిపంజరానికి చర్మం తొడిగినట్లుగా ఉంది. బ్రతికి ఉన్నాడని చెప్పటానికి వీలుగా ఊపిరి పీల్చినప్పుడెల్లా గుండెలు యెగిసిపడుతున్నాయి.

"లాల్! లాల్!" పిలిచింది శాంతి నెమ్మదిగా.

నిమిషం తరువాత కళ్ళు తెరిచి చూశాడు లాల్.

"శంభూనాథ్ వచ్చాడు. తంగరాజు పంపించాడు" అంది శాంతి.

"శంభూ!" అన్నాడు జియాలాల్ హీనస్వరంతో, నాథ్‌ని గుర్తించి.

అతని ప్రక్కనే కూర్చుని అతని చేయి తన చేతిలోకి తీసుకున్నాడు శంభూనాథ్.

శాంతిని, మాసాయ్‌ని బయటకు పొమ్మని సైగచేశాడు లాల్.

"తంగరాజు నిన్ను తప్పకుండా పంపుతాడని నాకు తెలుసు. ఇదుగో!" అంటూ దిండుకిందనుంచి అంగుళం వ్యాసంతో సిలెండర్‌లా ఉన్న రెండంగుళాల పొడుగుగల అల్యూమినియంపెట్టె తీసి యిచ్చాడు.

"ఎంతో కష్టపడి దీనిని సంపాదించాను. తంగరాజుకి చేర్చవలసినవాడివి నువ్వే. దీన్లో మన దేశంలోని చైనా ఏజంట్లు, వారి తొత్తులు మొదలయినవారి అడ్రసులున్నాయి" అన్నాడు లాల్.

నరేష్‌లాల్ కళ్ళముందు మెదిలాడు శంభూనాథ్‌కి.

"ఇన్నాళ్ళు నీ రాకకోసం యెదురుచూశాను. ఈ

బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను. కాని నీకోసం ఆగిపోయాను'' అన్నాడు జియాలాల్.

''దీన్ని తప్పకుండా తంగరాజుకి చేరుస్తాను. నన్ను నమ్ము!''

''శాంతిని పిలువ్!'' అన్నాడు.

నీళ్ళు నిండిన కళ్ళతో వచ్చింది శాంతి.

ఆమెని ఒకసారి తృప్తిగా చూశాడు జియాలాల్. మాసాయ్‌తో వాళ్ళ భాషలో ఏదో చెప్పాడు. కృతజ్ఞత కాబోలనుకున్నాడు శంభూ.

అందరి బయటకు వెళ్ళమని సైగ చేసి, దిండుకిందనుంచి ఒక పాత రివాల్వర్ తీసి__మాగజైన్ తెరిచాడు. ఒకే ఒక బుల్లెట్ ఉంది దానిలో.

కణతకి ఆనించుకుని ట్రిగ్గర్ నొక్కాడు జియాలాల్ ఖాత్రి.

శాంతి చేతుల్లో ముఖం దాచుకుని ఏడ్చింది.దుఃఖంతో ఆమె గుండెలు ఎగసిపడుతున్నాయి. ఆమె వీపుమీద చేయివేసి నిమిరాడు శంభూనాథ్.

గూడెం దగ్గరలోనే గొయ్యితీసి జియాలాల్ శవాన్ని పాతిపెట్టారు.

# 17

తెల్లవారుఝామున అయిదుగంటలు దాటింది. తూర్పు దిశ ఎర్రబారుతోంది అప్పుడప్పుడే.

ట్రాన్స్‌మిటర్ బీప్ బీప్ మనటంతో మూసుకుపోతున్న కళ్ళను తెరిచిచూశాడు మునీర్‌ఖాన్. అతని ప్రక్కనే కూర్చుని కునికిపాట్లు పడుతున్న రజాక్ కూడా కళ్లు విప్పాడు.

ఇయర్ ఫోన్ చెవికి తగిలించుకుని, అవతలినుంచి వచ్చే మెసేజ్ను ఆలకిస్తూ, ప్రక్కనే పరిచివున్న మాప్ మీద యెర్రటి పెన్సిల్తో గుర్తులు పెట్టసాగాడు మునీర్ ఖాన్.

రెండు నిమిషాల తరువాత ట్రాన్స్మిషన్ ఆగి పోయింది.

"గ్రూప్ 'త్రీ' నుంచి మెసేజ్ వచ్చింది. ఎవరిదో కారు వెళ్ళటం చూశారట..." అని చెప్పాడు మునీర్ ఖాన్.

"సందేహం లేదు. శంభూనాథ్ కారే అయి వుంటుంది."

టెంట్లో నుంచి బయటికి నడిచి తన అనుచరులను రెడీకమ్మన్నాడు రజాక్. వాళ్ళు వచ్చిన కారు ఒక ప్రక్కగా ఉంది.

గంటన్నర పయిగా గడిచింది. వైర్లెస్లో అప్పు డప్పుడు వస్తున్న మెసేజ్ అనుబట్టి, వారిస్తున్న డైరెక్షన్స బట్టి అడవిలో శంభూనాథ్ ఉంటున్న ప్రదేశం ఇంటూ మార్కుతో గుర్తుపెడుతూ, ఆ కారు పోయే దిశను గుర్తిస్తున్నాడు మునీర్ఖాన్.

కొంతసేపటి తరువాత "అచ్ఛా రజాక్! మనకు దగ్గ రగా వచ్చేశారు. వెళ్దాం పద" అన్నాడు.

పావుగంటలో తయారయ్యారు యిద్దరు. తన అనుచరు లను అక్కడే కాపలాగా ఉంచి వైర్లెస్ ట్రాన్స్ మిటర్, మాప్ మొదలయిన వాటితో మునీర్ఖాన్, రజాక్లు మాత్రం బయలుదేరారు కారులో.

శంభూనాథ్ కారు వస్తున్న దిశగా సాగింది వారి

ప్రయాణం.

అదేసమయంలో హఠాత్తుగా అంది శాంతి. "ఎవరో కదిలినట్లున్నారని."

ప్రస్తుతం మాసాయ్ సూచనలపై శంభూనాథ్ డ్రైవ్ చేస్తున్నాడు.

శాంతి హెచ్చరించటంతో కనుకొలుకుల్లోనుంచి శాంతి చూపించిన దిశగా పరికించాడు. ఒక మంచెమీద ఎవరో దాగినట్లు అస్పష్టంగా కన్పించింది.

ఆక్సిలేటర్ తొక్కాడు మరింతగా శంభూనాథ్, తమకి ఎడమవేపుగా వున్నాడు ఎవరో. ఇంతలో 'ధన్' మన్న చప్పుడవటంతో స్టీరింగ్ అటూ యిటూ తిప్పి బ్రేక్ తొక్కాడు. చటుక్కున నేలలోకి దిగబడింది కారు.

ధన్, ధన్ మంటూ బుల్లెట్ల వర్షం కురిపించింది కారు మీద. క్రిందకి వంగి అవతలి ప్రక్కడోరు తెరుచుకుని దూకారు ముగ్గురు.

జేబులోనుంచి రివాల్వర్ తీసి కారు చాటునుంచే కాల్పులు సాగించాడు. రెండు నిమిషాల తరువాత ఒకడు అరుస్తూ నేలమీదపడ్డాడు. అదేక్షణంలో రెండోవాడు కూడా అరుస్తూ పడిపోయాడు.

"శాంతి!" అన్నాడు శంభూనాథ్. "ఇక్కడున్నాను" అంటూ మంచెక్రింద నుంచి వచ్చింది శాంతి, వారి మెషిన్ గన్‌లతో.

ఇద్దరూ మాసాయ్‌వంక చూశారు. అతని వీపులో గుళ్ళు దిగబడ్డాయి. ప్రాణాలు ఎప్పుడో పోయాయి.

నిరాంతపోయారు యిద్దరు. అదే సమయంలో దూరంగా ఏదో ఝూరుయింజను శబ్దం విన్పించి అదిరిపడి తలెత్తాడు

శంభూనాథ్.

"శాంతి! కమాన్!" తొందర చేశాడు.

"మాసాయ్...!" అంటూంది శాంతి కళ్ళనీళ్ళతో.

"హారియప్" స్టీరింగ్ ముందు ఆమెని కూలేసి, భుజంతో వెనుకభాగాన్ని మోటించి కారుని పైకి లేపుతూ ముందుకు తోయసాగాడు.

రెండు నిమిషాలలో బయటపడింది కారు. కదులుతున్న దానిలోకి జంప్ చేశాడు అతను. కంగారుగా, త్వరత్వరగా పోనిస్తుంది శాంతి. ఏమి జరిగివుంటుందో అంచనా వేయటానికి ప్రయత్నిస్తున్నాడు శంభూనాథ్.

దాదాపు గంటన్నరపాటు సాగింది ప్రయాణం.

"శంభూ! దారి తప్పినట్లున్నాం!" అంది శాంతి హఠాత్తుగా. అదిరిపడ్డాడు శంభూనాథ్.

"మరికొంత ముందుకుపో! పరిసరాలు గుర్తుపట్టగలవేమో ప్రయత్నించు!" అన్నాడు ఆమెతో.

మరో అరగంట ప్రయాణం సాగింది. "లాభంలేదు శంభూ! దారి తప్పేం. నాకూ సరిగ్గా తెలియదు. కంగారులో చూసుకోలేదు" అంది నిస్పృహగా శాంతి.

"మెగాడ్!" అరిచాడు శంభూనాథ్. "ఎలా? ఏం చేయాలి?"

చుట్టూ చూసిన శాంతి ఆనందంగా అంది. "యస్. నాకిప్పుడు గుర్తుకొస్తూంది. దగ్గరలో నే ఒక గ్రామం వుండాలి" అంది ఉత్సాహంగా.

కారుని స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చింది. అయితే ఎంత దూరం పోయినా యిసుక దిబ్బలు వచ్చాయిగాని గ్రామం ఏమీ తగల్లేదు. ఆ దిబ్బలమీదే కొంతదూరం పోయారు.

కొంతదూరం పోగానే ప్యూయల్ అయిపోవటంతో ఆగిపోయింది కారు. స్పీర్ టిన్ కూడా మరతుపాకి గుళ్ళకు చిల్లుపడింది. అచేతనంగా కూలబడిపోయారిద్దరూ.

# 18

గ్రూప్ 7 నుంచి ఏ సమాచారం రాకపోవటంతో అక్కడికి చేరుకున్నారు మునీర్ ఖాన్. రజాక్ లు. అస్తవ్యస్తంగావున్న ఆ శవాలను చూడగానే వారికి పరిస్థితి అరథమయింది.

బీప్ బీప్ మంది ట్రాన్స్మిటర్. విని అన్నాడు మునీర్ ఖాన్. "గ్రూప్ కన్ దగ్గర ఇద్దరు మనుషులు దారిదోరక్క అల్లల్లాడుతుంటే మనవాళ్ళు చంపేశారట. ఇద్దరూ మగవాళ్ళే!"

టైరు గుర్తులనుసరించి దారితీశారు యిద్దరూ.

మధ్యాహ్న సమయానికి దూరంగా ఆగివున్న కారు కన్పించింది. దానిని గమనించగానే అవధులు దాటిన ఆనందంతో ఆక్సిలేటర్ తొక్కాడు మునీర్ ఖాన్.

అయితే దానిని సమీపించక ముందే ధన్, ధన్ మన్న శబ్దం అయింది. బుల్లెట్ సూటిగా రజాక్, మునీర్ ఖాన్ ల నుదుటిలో దిగబడింది. ఫ్రంట్ షీల్డ్ ని ఛేదించుకుని వచ్చి కారు ఓ చెట్టుకు కొట్టుకొని ఆగిపోయింది.

"శంభూ!" హఠాత్తుగా అరిచింది కాంతి.

"ఏమిటి?" శక్తిహీనంగా అన్నాడు శంభూనాథ్.

"అదుగో అలా చూడు!" అంది.

చూశాడు శంభూనాథ్. దూరంగా చెట్లమీదుగా వలువువంటిది ఏదో ఎగురుకుంటూ వస్తోంది హెలికాప్టర్.

"హేయ్ కాంతి!" అని అరుస్తూ చొక్కా విప్పి

ఆడిస్తూ హెలికాప్టర్ కి సంజ్ఞలు చేయసాగాడు శంభూనాథ్.

మూడు నిముషాలనంతరం కొంచెం దూరంలో ఆగింది కాప్టర్. ఆ దుమ్ము తెరలోకి దూసుకు పోయారు శంభూనాథ్, శాంతిలు.

ఆ హెలికాప్టర్ లో వచ్చింది ఇండియన్ ఏజెంట్ జోగ్లేకర్.

"ఇదివరకు కోకిల అనే గూఢచారిణి ఇండియా తరఫున పాకిస్థాన్ లో పని చేస్తుండేది. ఆమెను పసిగట్టిన పాకిస్థాన్, ఆమెను చంపి, ఆమె స్థానంలో నకిలీ కోకిలను పంపారు.

తంగరాజుకి మరింత నమ్మకం కలగటంకోసం తమకు తెలిసిన విదేశీ గూఢచారులను కొందరిని బయటపెట్టి ఆయన అభిమానానికి పాత్రురాలయ్యింది నకిలీ కోకిల. తద్వారా అనేక రహస్యాలను తన దేశానికి చేరవేస్తుండేది.

ఆమెను అనుమానించి బెదిరించాను. నిజం చెప్పకుండానే మరణించింది. ఆమె డైరీ, ఉత్తరాలు మొదలయినవి పరిశీలిస్తే పెవివరాలు బయటపడ్డాయి. వాటి ద్వారానే యిక్కడి విషయం కూడా తెలిసింది. మీ కోసం వెదుకుతూ హెలికాప్టర్ లో బయలుదేరాను—" అని ముగించాడు జోగ్లేకర్.

—:ఐపోయింది:—